క్లుప్తంగా

హెల్త్ అసిస్టెంట్‌కు సేవారత్న అవార్డు



రామకృష్ణకు అవార్డు అందజేస్తున్న అలూరి ఫౌండేషన్ సభ్యులు

మునగాల : మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంటుగా విధులు నిర్వర్తిస్తున్న లింగం రామకృష్ణ వృత్తిపరమైన సేవలు చేస్తున్నందుకు గాను హైదరాబాద్‌కు చెందిన అలూరి ఫౌండేషన్ 'సామాజిక సేవారత్న- 2024'అవార్డు అందజేసింది. గురువారం రాత్రి హైదరాబాద్‌లోని కళాభారతి ఆడిటోరియంలో ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సామాజిక సేవాపరులు, విద్యావేత్తలు డాక్టర్ చింతలపూడి త్రినాథరావు, డాక్టర్ ఎస్.ఇందిర, డాక్టర్ గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్‌ల చేతుల మీదుగా రామకృష్ణ అవార్డు అందుకున్నారు.

పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తికి సన్మానం



కృష్ణమూర్తిని సత్కరిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

మునగాల : మండల కేంద్రంలో ప్రజ్ఞా స్కూల్ ఏర్పాటు చేసి 30 ఏళ్లుగా విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తిని శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య కళా నిలయంలో రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌లు కృష్ణమూర్తికి ప్రశంసాపత్రం అందజేసి సత్కరించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

సాగర్ కాల్వ కట్టకు మరమ్మతులు చేపట్టాలి

నడిగూడెం : మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం వద్ద తెగిన సాగర్ ఎడమ కాల్వ కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ వి.సరితకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రంగుల వంతెన వద్ద ఉన్న ఎస్కేప్‌కు మరమ్మతులు చేయాలని, నీట మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మార్తి ఉపేందర్, పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి, అనంతుల ఆంజనేయులు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీర గోవిందు, ఉపేందర్, శ్రీను, కృష్ణమూర్తి, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో టీ అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద వృద్ధ దంపతులు సోమ లక్ష్మి- ఉపేందర్ దంపతులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.17 వేల ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద అయిన సోమ లక్ష్మికి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు యూసఫ్, క్రాంతికుమార్, సత్యనారాయణ, విశ్వనాథం, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, యాదగిరి, వెంకన్న ఉన్నారు.

స్టిక్కి ట్రాప్లతో పంటలకు రక్షణ



పత్తి చేనులో స్టిక్కి ట్రాప్ ఏర్పాటు చేస్తున్న విద్యార్థులు

మోతె : మండల కేంద్రంలో రైతు సామ రాంరెడ్డికి చెందిన పత్తి పంటను శుక్రవారం సికింద్రాబాద్, అల్వాల్ లయోలా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థినులు క్షేత్ర సందర్శనలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటకు నాశనం చేసే తెల్ల ఈగ, ఆపిడ్స్, త్రిప్స్ వంటి పురుగుల నివారణకు స్టిక్కి ట్రాప్‌లను ఏర్పాటు చేసి రైతుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. పంటకు ఆశించే పురుగుల నివారణకు పసుపు, తెలుపు, నీలం రంగులు గల స్టిక్కీ ట్రాపులను ఉపయోగించాలన్నారు. ఒక్క ఎకరంలో 10 స్టిక్కి ట్రాప్లను అమర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు అంజలి, స్వేత, సుస్మిత పాల్గొన్నారు.

రావయ్యా.. గణపయ్య

హుజూర్‌నగర్/చిలుకూరు : వినాయక చవితి వేడుకలకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. గణనాథులను ప్రతిష్ఠించేందుకు ఆకర్షణీయంగా మండపాలు వేశారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని తయారీ కేంద్రాల్లో కొనుగోలు చేసిన వినాయకుని విగ్రహాలను పరిసర ప్రాంత గ్రామాల భక్తులు వివిధ వాహనాల్లో తీసుకెళ్లారు. చిలుకూరు మండలంలోని సీతారాంపురం బస్టాండ్ సెంటర్ వద్ద మహారాష్ట్ర కార్మికులు తయారు చేసిన వినాయకుల విగ్రహాలు అమ్మకానికి ఉంచారు. ఒక్కో విగ్రహం రూ.10 వేల నుంచి 20 వేల వరకు వివిధ రేట్లలో ఉన్నట్లు కార్మికులు తెలిపారు.



హుజూర్‌నగర్ నుంచి వినాయకుడి విగ్రహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న భక్తులు



చిలుకూరులో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయకుడి విగ్రహాలు

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్‌కుమార్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాతంగి ప్రభాకర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న దళిత ఉపాధ్యాయులను గురువారం రాత్రి హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కస్తాల సునీల్, నందిపాటి సైదులు, శ్రీదేవి, మీసాల జనార్దన్, ఎడవెల్లి వీరబాబు, సీత, రాములమ్మ, ప్రసాద్, వినయ్, జయమ్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించి ప్రకృతిని కాపాడాలి



హుజూర్‌నగర్ : మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న సీఐ చరమందరాజు, ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

● సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : వినాయక చవితి ఉత్సవాల్లో గణేషుని మట్టి విగ్రహాలను పూజించి ప్రకృతిని కాపాడాలని సీఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు సులువ శ్రీను, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, సులువ చంద్రశేఖర్, రామిశెట్టి శ్రీనివాస్, కోడిమేల లక్ష్మణ్, వల్లపుదాస్ కృష్ణ, సంపత్, శ్రీకాంత్, రమేష్, శివ, అశోక్, మురళి, సతీష్, రవి పాల్గొన్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

హుజూర్‌నగర్ : వినాయక చవితి నవరాత్రుల్లో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ చరమందరాజు హెచ్చరించారు. శుక్రవారం 17 మంది డీజేల యజమానులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. వారికి పట్టణంలోని సీఐ కార్యాలయంలో కౌన్సెలింగ్ సీఐ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినాయకుడి విగ్రహం ప్రతిష్ఠించే ప్రతిఒక్కరూ పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు.

డీజేలకు అనుమతి లేదు

గరిడేపల్లి : వినాయక చవితి వేడుకల ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీజేల యజమానులకు అవగాహన కల్పించి మాట్లాడారు. వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నడిగూడెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యారోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి సురేందర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలను ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉంచవద్దని తెలిపారు. కార్యక్రమంలో డీపీఎంఓ అమర్‌కుమార్, స్థానిక పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్‌ఎంలు సుజాత, సైదమ్మ, శ్రీలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్తల్మాలజిస్టు రేపాల్ జగన్ మాట్లాడుతూ.. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఫార్మసిస్టు వనం నాగరాజు, ఉపాధ్యాయులు కట్టా వెంకటేశ్వర్‌రావు, కొణతం వెంకట్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి సైదులు, జానకిరాములు, శౌరీ తదితరులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చింతలపాలెం మండలంలో దెబ్బతిన్న పత్తి, మిరప పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మోర్తాల వెంకట్‌రెడ్డి కోరారు. మండలంలో దెబ్బతిన్న పంటలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రామకోటిరెడ్డి, మహత్యం, మైబల్లి, శంబిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నరేష్, లక్ష్మారెడ్డి, శ్రీను రైతులు పాల్గొన్నారు.

డెంగీతో మాజీ జెడ్పీటీసీ కృష్ణకుమారి మృతి



కృష్ణకుమారి (ఫైల్)

కోదాడరూరల్ : డెంగీ జ్వరంతో కోదాడ తాజా మాజీ జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శుక్రవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణకుమారి నాలుగు రోజులుగా డెంగీ జ్వరంతో బాధపడుతూ కోదాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అక్కడి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగానే ఉందని తెలపడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని పలు పార్టీల నాయకులు, అధికారులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంతాపం వ్యక్తం చేసిన మంత్రి, ఎమ్మెల్యే..

కృష్ణకుమారి మృతి పట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

నష్టపోయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి



నడిగూడెం : కాగితరామచంద్రాపురం వద్ద దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ

నడిగూడెం : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోదాడ సహాయ సంచాలకులు డి.యల్లయ్య కోరారు. మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద దెబ్బతిన్న పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తు పత్రాలను ఏఈఓలకు ఇవ్వాలని తెలిపారు. ఆయన వెంట ఏఓ దేవప్రసాద్, ఏఈఓలు రేణుక, పిచ్చయ్య, రైతులు ఉన్నారు.

నీటమునిగిన వరిపైర్ల పరిశీలన

మునగాల : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునగాల మండలంలోని మాధవరం రెవెన్యూ పరిధిలో విజయరాఘవపురం గ్రామ రైతులకు చెందిన సుమారు 50 ఎకరాల వరిపైర్లు నీట మునిగాయి. శుక్రవారం నీట మునిగిన వరిపైర్లను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా బచ్చు అశోక్ మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరిపైర్లు నీట మునగడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు బత్తిని లక్ష్మీనారాయణ, గన్నా రవి, సుంకర రమేష్, గన్నా లక్ష్మీనారాయణ, పస్తం వెంకన్న పాల్గొన్నారు.

పంట నష్టం వివరాల సేకరణ

మఠంపల్లి : మండలంలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టంపై మండల వ్యవసాయ అధికారులు శుక్రవారం వివరాలు సేకరించారు. మంచ్యాతండా, కిందితండా, వరదాపురం తదితర గ్రామాల సమీపంలో వేములూరు వాగులో కొట్టుకుపోయిన పంటపొలాలను ఏఈఓ సునీత క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నేరేడుచర్ల : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని లాల్‌లక్ష్మీపురం గ్రామానికి చెందిన జి. మల్లయ్యకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి చొరవతో మంజూరైన రూ.45 వేల సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్‌కుమార్, వీరబాబు, పవన్‌కుమార్, హిందూజ, బక్కిరెడ్డి ఉన్నారు.

మట్టి గణపతిని పూజించాలి

హుజూర్‌నగర్ : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

మునగాల : మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన నిత్యావసర సరుకులను శుక్రవారం తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ అందజేశారు. ముకుందాపురంలోని హరిజన కాలనీలో 28 మందికి, నర్సింహాపురంలో ఐదు, ఆకుపాములలో ఐదు కుటుంబాలకు అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నారపరాజు రామారావు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, నాయకులు పందిరి నాగిరెడ్డి, వెంకటరెడ్డి, సామాజిక ఉద్యమకారుడు సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు కాగితరామచంద్రాపురంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లల్లోకి వరద నీరు చేరి నష్టపోయిన 26 మంది బాధితులకు శుక్రవారం తహసీల్దార్ వి.సరిత నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇస్‌డీ.ఇమామ్, పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, వేపూరి సుధీర్, తిరుపతమ్మ, లింగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



మునగాల : ముకుందాపురంలో బాధితులకు సరుకులు అందజేస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

ముమ్మరంగా సహాయక చర్యలు

కోదాడరూరల్ : భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన మండలంలోని తొగర్రాయి, కూచిపూడి గ్రామాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వరదలతో నష్టపోయిన కుటుంబాలకు శుక్రవారం అధికారులు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా గ్రామాల్లో శానిటైజేషన్ పనులు చేపడుతున్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ సూరయ్య, నాయకులు అమరనాయిని వెంకటేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అనంతగిరి మండలంలో..

అనంతగిరి : మండలంలోని చనుపల్లి, కిష్టాపురం, గోండ్రియాలలో పాలేరు వాగు ముంపుకు గురైన 514 కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర సరుకులను తహశీల్దార్ హిమబిందు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జానకిరాం రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జగదీష్, లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీర ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, బాబురావు పాల్గొన్నారు.



నడిగూడెంలో వరద బాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సరిత

నారాయణపురంలో..

చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో చెరువు కట్ట తెగి ఇళ్లలోకి నీళ్లు రావడంతో ఇబ్బందులు పడుతున్న 62 మంది బాధితులకు ప్రభుత్వం అందజేసిన బియ్యం, 16 రకాల నిత్యావసర సరుకులను శుక్రవారం తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు అందజేశారు. ఎంపీఓ జగదీష్, ఆర్ఐలు సీతారామచందర్‌రావు, శ్వేత, కార్యదర్శి కవిత ఉన్నారు.



చిలుకూరు : నారాయణపురంలో సరుకులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



కోదాడరూరల్ : తొగర్రాయిలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న అధికారులు



అనంతగిరి : గోండ్రియాలలో సరుకులు పంపిణీ చేస్తున తహసీల్దార్ హిమబిందు

వంతెన నిర్మించాలని వినతి

చిలుకూరు : పాత చిలుకూరులోని శివాలయం వీధి నుంచి బేతవోలు రోడ్డులో రైతు వేదిక వద్ద గల కల్వర్టు ఇటీవల కురిసి వర్షానికి దెబ్బతిన్నదని ఆ కల్వర్టు స్థానంలో తక్షణమే నూతన వంతెన నిర్మించాలని గ్రామ రైతులు కోరారు. ఈమేరకు శుక్రవారం ఎంపీడీఓ గిరిబాబుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కల్వర్టు దెబ్బతినడంతో పంట పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు కొండా సోమయ్య, కాసాని అంజయ్య, చిలువేరు ఆంజనేయులు, కాసాని గణేష్, సుల్తాన్ వెంకటి, నారాయణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

అనంతగిరి : మండలంలోని గోండ్రియాలలో 80 మంది వరద బాధితులకు గ్రామానికి చెందిన చుంచు నర్సమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుంచు గురువయ్య, చుంచు వెంకటేశ్వర్లు, చుంచు మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టెముక్కుల బాబురావు, నెల్లూరి వినయ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మునగాలలో భారీ వర్షం

మునగాల : మునగాల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఏడు గంటల నుంచి దాదాపు గంటపాటు భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు పలు కాలనీల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, వీధి వ్యాపారులు, స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ బోధించేందుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు, ఇతరులు 55 శాతం మార్కులతో పీజీ, డిగ్రీ కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, దరఖాస్తులను 10వ తేదీలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం కోదాడ పట్టణానికి చెందిన కాటినిడి కోటేశ్వరరావు- రాధ దంపతుల కుమారుడు ప్రేమ్‌కిరణ్- మౌనికల మొదటి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీక్, మండవ మురళీకృష్ణ, ఉపపగండ్ల శ్రీనివాసరావు, గాయం ఉపేందర్‌రెడ్డి, యలమంచి శ్రీనివాసరావు, కొమ్మూరి గోవర్ధన్, లక్ష్మి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



నేరేడుచర్లలో జర్నలిస్టులను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



మునగాల : వాసవీ భవన్‌లో జర్నలిస్టులను సత్కరిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

మునగాల : సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వాసవీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి అన్నారు. వాసవీ క్లబ్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జర్నలిస్టు డేగా పరిగణించి మండల కేంద్రంలో జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ మండల గౌరవ అధ్యక్షుడు జీఎస్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు జెజె.సామ్యూల్‌సన్, షేక్ దస్తగిరి, ప్రెస్ క్లబ్ సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, మాజీ అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, సభ్యులు చక్కా కిశోర్, చిల్లంచర్ల బాబురావు, పీవీడీ.ప్రసాద్, అర్వపల్లి ప్రవీణ్, అఖిల్, జర్నలిస్టులు ఎల్.నాగబాబు, తుమ్మల వెంకటేశ్వర్లు, సుంకర సతీష్, శ్రీనివాస్, గోవర్ధన్, దస్తగిరి పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు.. జర్నలిస్టులు

నేరేడుచర్ల : జర్నలిస్టులు నవ సమాజ నిర్మాతలని వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని రైస్ మిల్లు భవనంలో పలువురు జర్నలిస్టులను సత్కరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాస్‌రావు, వీరవల్లి శ్రీలత, గెల్లి లక్ష్మీనర్సింహారావు, గెల్లి లక్ష్మి ప్రసన్న, జూలూరు అశోక్, జ్యోతి, శ్రీనివాస్, కవిత, సోమప్ప ఆలయ చైర్మన్ సత్యనారాయణ, సుధాకర్, రమేష్, పరమేశం ఉన్నారు.



గరిడేపల్లి : జర్నలిస్టులను సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

ప్రజా చైతన్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

గరిడేపల్లి : ప్రజా చైతన్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. మండల కేంద్రంలో కోదాడ వాసవీ క్లబ్, గరిడేపల్లి వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మణ్, మేకపోతుల వెంకన్నగౌడ్, చాగంటి వీరయ్య, గోరంట్ల శ్రీనివాస్, కొలిపాక జగదీష్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోదాడ వాసవీ క్లబ్ విజయం అధ్యక్షుడు గుండా ప్రవీణ్‌కుమార్, నల్లమోతు సుధీర్‌కుమార్, గెల్లి సతీష్‌కుమార్, పొలిశెట్టి ధనలక్ష్మి, ఇల్లింద్ర సురేష్, వెంకటేశ్వర్లు, కల్పన, పుష్పలత, శంకర్, ప్రసాద్, వీరస్వామి, రత్నాకర్, చిన్నప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ చిన్నారులకు పోషకాహారం అందించాలని సీడీపీఓ ఆర్.వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని 1, 2వ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించిన పోషణ్ మాసోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ మాసంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందుగా పట్టణంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.సోమమ్మ పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు ఆకుల రజిని, నసీమా బేగం, తల్లులు, గర్భిణులు, బాలింతలు, ఆయాలు పాల్గొన్నారు.

మునగాలలో పోషణ్ మాసోత్సవాలు

మునగాల : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ సిబ్బంది పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలామృతం, బాలామృతం ప్లస్, గుడ్లు, మురుకులు, పండ్లు, ఆకుకూరలు మొదలైన పోషకాహార వినియోగం, లాభాల గురించి అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవీందర్, పీహెచ్‌ఎన్ కృష్ణవేణి, ఏఎన్‌ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు గన్నవరపు సంధ్యారాణి, మణెమ్మ, కమల, ఎల్లమ్మ, మాణిక్యమ్మ, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యంగా పిల్లలు

గరిడేపల్లి : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే తమ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అంగన్‌వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. మండలంలోని గానుగబండ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ర్యాలీలో పాల్గొన్న సీడీపీఓ వెంకటలక్ష్మి, అంగన్‌వాడీలు

నేరేడుచర్ల మండలంలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 5వ వార్డు, దిర్శించర్లలోని 1, 2, 3 అంగన్‌వాడీ కేంద్రాలు, మూసీ ఒడ్డు తండా, పెలగంబండతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ్ మాసోత్సవాలు ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు తీశారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు పుష్పమ్మ, ఎలిజిబెత్, వెంకటరమణ, చంద్రకళ, శాంతి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, కార్యదర్శి అరుణశ్రీ, వార్డు అధికారులు పాపయ్య, నాగుల్‌మీరా, ఆర్పీలు సరిత, కళ్యాణి, ఆశా వర్కర్లు నాగేంద్రమ్మ, జ్యోతి, ఆయా చాంప్లీ పాల్గొన్నారు.

చిలుకూరులో పోషణ్ అభియాన్ ర్యాలీ

చిలుకూరు : మండల కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం -4 టీచర్ సిరికొండ కవిత మాట్లాడారు. చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.